# కర్నూలు | నంద్యాల వార్త

3 ఫిబ్రవరి 2023 శుక్రవారం పేజీలు 4


## కేంద్రబడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి మొండిచేయి

### - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప

**ఆదోని రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి మొండిచేయి చూపిందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప మండిపడ్డారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశంపై, విభజన చట్టం హామీలపై ప్రస్తావన ఊసేలేదన్నారు. అలాగే రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై నిధుల కేటాయింపులు చేయలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుపై ప్రస్థావన ప్రసక్తి చేయకపోవడం విచారకరమన్నారు. విశాఖ రైల్వే జోన్ అంశంపై మాటెత్తకపోవడం మరీ దారుణమన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో కేంద్రబడ్జెట్‌లో ఏపికి రానురాను నిర్లక్ష్యం చేస్తున్నారే కానీ అభివృద్ధిపై ఎటువంటి ఆసక్తికనపరిచే కేటాయింపులు లేకపోవడం ఆంధ్ర రాష్ట్ర దౌర్భాగ్య స్థితికి నిదర్శనమన్నారు. ఈ బడ్జెట్‌లో ధనవంతులు ధనవంతులుగానే ఎదగడానికి అవకాశం ఉంది తప్ప పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇల్లు కట్టుకునే పరిస్థితి కూడా మరీ భారంగా ఉండేలా రూపొందించిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గే ప్రసక్తే లేకుండ ఎలక్ట్రానిక్ వస్తువులపై తగ్గింపు చేసేలా చేసి మధ్య తరగతి కుటుంబాలు ధరల భారంతో మరింత ఇబ్బందికి గురై అవస్థలు పడేలా రూపొందించిన బడ్జెట్ అన్నారు.



పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీ తప్ప మరి ఏ పార్టీ దేశంలో లేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ ఇచ్చి దేశాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్‌దోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మారుతిరావు, సహాయ కార్యదర్శి మద్దిలేటి, ఇర్ఫాన్, రాము తదితరులున్నారు.

---

## సమస్యలలో.. ఫుడ్ సేఫ్టీ విభాగం..!

- అధికారులు లేరు.. సిబ్బంది లేరు..!
- వాహనాల ఊసే లేదు..
- శిథిలావస్థలో కార్యాలయం
- హైదరాబాదులో లేబరేటరీ
- ఫుడ్ సేఫ్టీ దాడులు అంతంత మాత్రమే

• వివరాలు 2లో

కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ విభాగం ఉందా... అంటే ఓ కోణంలో ఉందని చెప్పాలి. మరో కోణంలో లేదని చెప్పాల్సి వస్తుంది. అందుకు కారణం చాలా నామమాత్రపు సౌకర్యాలతో ఆ శాఖ కాలం వెల్లదిస్తోంది. అయితే ఆ విభాగానికి వ్యాపారుల అండదండలు ఉంటాయి కదా అన్న విషయం బూచిగా చూపుతూ ఆ విభాగాన్ని పట్టించుకోరు అన్న వాదన ఉంది. కనీసం ఫుడ్ క్వాలిటీ రైడ్ చేసేందుకు అధికారులు కూడా లేరు. వారికి సహాయకులు లేరు. వారు ప్రయాణించేందుకు వాహనాలు లేవు. ప్రశాంతంగా కార్యాలయంలో కూర్చొని పని చూసుకునేందుకు సరైన కార్యాలయము లేదు. హోటల్స్ నుంచి తీసిన శాంపిల్స్ పరీక్షించే లాబొరేటరీ హైదరాబాద్ నగరంలో ఉంది. ఇలాంటి పరిస్థితులలో ఆ శాఖ పనితీరు ఏ స్థాయిలో ఉంటుందో అంచనా వేయవచ్చు.

కర్నూలు, ప్రభాతవార్త :





---

## శిఖరం చెక్‌పోస్టు చీకటి దందాపై సిబ్బందిని.. ఆరా..!?

చీకటి పడితే సరే...సరే ఇక దందా సులువు అయిపోతుంది...? శ్రీశైలం రేంజి శిఖరం చెక్‌పోస్టులో అటవిశాఖ సిబ్బంది వసూళ్ల పర్వంపై ఉన్నతాదికారులు పర్యవేక్షణలో లోగుట్టు దందా గురువారంనాడు ఆరా తీయడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. శ్రీశైలక్షేత్రంకు పెద్ద సంఖ్యాలో తరలివచ్చే వాహనాలే వీరికి అనువు.







**శ్రీశైలంప్రాజేక్టు, పిబ్రవరి02, ప్రభాతవార్త :**

చెక్‌పోస్టులో వాహనాల నిలుపుదల సమయం లారీలైతే 6 గంటలు, బస్సులు, కార్లు అయితే రాత్రి 9 గంటలు. ఈ చెక్‌పోస్టులో పనిచేసే సిబ్బంది అంతా స్థానికంగా ఉన్నా ఓ తృతియస్థాయి అదికారి పర్యవేక్షణలో విధులను కొనసాగిస్తారు. సమయం దాటాకా వాహనాల రాకపోకలపై ఇక్కడి అదికారి అనుమతి లేనిదే ససేమీరా కూడా వదలరు. ఇదే అనువుగా ఎంచుకున్న అయ్యావారు విధుల్లో ఉన్నవారికి అనదికారిక హుంకు జారిచేస్తాడామో...? అయ్యావారే ఆదేశించితే ఇక అచరణ చేయక తప్పదుకదా...? అనుకుంటు దానిని అమలు పరుస్తారెమో సిబ్బంది...? ఇక్కడే సిబ్బంది అంతర్‌జాలం లోపం ఉందంటూ ప్రయాణికులకు అదును చూసి కంప్యూటరైజ్‌డ్ టికెట్టు ఇవ్వకుండా స్టాంపు వేసి ఉన్నా టోకెన్ కూడా ఇస్తునట్టు కాలనీలో పుకార్లు శికార్లు చేస్తున్నాయి. ఈ కలేక్షన్ అంతా సిబ్బందికి అనుకుంటే పప్పులో కాలేసినట్లే అవుతుంది. ఇక డైలి చీకటి కలేక్షన్ అంతా అయ్యావారికి అప్పగిస్తారెమో...? ఇదేమి దందా అనుకున్న కొందరు ప్రయాణికులు అటవిశాఖ ఉన్నతాదికారులకు పిర్యాదులు చెసినట్టు అటవిశాఖ సిబ్బందిలోనే చర్చానీయాంశంగా మారింది. ఇంటి గుట్టు అంతా వీదికెక్కినంతపనైంది. చెక్‌పోస్టులో చీకటి వసూళ్లు, అనదికారిక టోకెన్ల దందా అంతా ఇది కాస్తా చిలికి చిలికి గాలివానలా మారి కథంతా ఉన్నతాదికారుల చెవిన పడడంతో వాస్తవాలను వెలికితీసే క్రమంలో ఆత్మకూరు ఉన్నతాదికారి వద్దకు శిఖరం చెక్‌పోస్టులో విధులు నిర్వర్తించిన కొందరిని 5 నుండి 6 మంది సిబ్బందిని గురువారంనాడు విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. అటవిశాఖ ఉన్నతాదికారులు ఎరకమైన విచారణ జరిపారో, విచారణలో సిబ్బంది ఎటువంటి విషాయాలను వెల్లడిపరిచారో తెలియరావాల్సి ఉంది.

---



## నీరుగారుతున్న ప్రభుత్వ ఆశయం..!

- పింఛన్ల పంపిణీలో చేతివాటం.....
- పొదలకుంటలో కొత్త పింఛన్లలో కుమ్మక్కు
- చేతివాటం ప్రదర్శించిన పంచాయతీ కార్యదర్శి
- ఆరోపిస్తున్న గ్రామ పజ్రలు

**కౌతాళం, ఫిబ్రవరి02, ప్రభాతవార్త ;**



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాల్లో పింఛన్ల పథకం ఒకటి. ప్రతిపేదోడికి, వృద్ధాప్య వయస్సులో అవ్వతాతలకు ప్రతినెలా ఆసరాగా ఉండేందుకు పింఛన్‌ను అందిస్తున్ననరు. ఎంతో ప్రతిస్టాత్మకంగా వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుంది. పొదలకుంట గ్రామంలో అవినీతి వెలుగు చూసింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వాలంటీర్ శంకరన్న కుమ్మక్కై లబ్ధిదారుల వద్ద నుంచి డబ్బులు కాజేశారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. పింఛన్ల పంపిణీలో అధికారుల చేతివాటంతో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది. వివరాల్లోకివెళితే.... మండలంలోని పొదలకుంట, మదిరె గ్రామాల్లో గత నెల 27 కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. ఒక్కొక్క లబిదారుడికి రూ.275 ఇవ్వకుండా రూ.750 ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇదేమిటని లబ్ధిదారులు అడుగగా అధికాఆరులు తీసుకున్నారని, వచ్చే నెల సక్రమంగా వస్తుందని చెప్పారని లబ్ధిదారులు వాపోయారు. గత నెల 27 కొత్త పింఛన్లు రాగా కొత్త పింఛన్లను పింఛన్‌దారులకు ఒక్కొక్కరికి రూ.750 ఇచ్చి మిగతా రూ.2 వేలను గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ చేతివాటం ప్రదర్శించాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిగిలిన డబ్బులు అడగగా పంచాయతీ కార్యదరివెంకటేష్ తీసుకున్నారని వాలంటీర్లు తెలిపారని చెప్పారు.. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌పై గతంలో కూడా పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు విచారణ చేపట్టడం లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా అవినీతి జరగకుండా ప్రజలకు నేరుగా పింఛన్ అందించేలా వాలంటరీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చాడని, అయినా కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తుండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని లబిదారులు, గ్రామస్తులు దుర్గప్ప, మాల గోపాల్, హనుమంతు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

**నాకు రూ.750 మాత్రమే పింఛన్ అందించాడు**

– పింఛన్ లబ్ధిదారుడు గోపాల్



నాకు ఈ యేడాది మొదటి నెలకు కొత్త పింఛన్ రూ.2750 మంజూరైతే నాకు కేవలం రూ.750 మాత్రమే అందించారు. మిగతా రూ.2 వేలను సదరు అధికారి ఇవ్వలేదు. ప్రశ్నిస్తే నీ పింఛన్ కట్ చేస్తామని బెదిరిస్తున్నారు. ఏమి చేయాలో తెలియని పరిసితి.

---

## టిడిపి పార్టీలో చేరేందుకు.. శిల్పా కుటుంబం మంతనాలు..!

- ఫిబ్రవరి 4వ తేది 4 గంటలకు గాంధీచౌక్‌లో తేల్చుకుందాం రా...
- పోలీసులు అడ్డంకులు సృష్టిస్తే శిల్పా ఇంటివద్దే ప్రెస్‌మీట్....
- ఆధారాలతో రాని పక్షంలో ఎమ్మెల్యే శిల్పా బహిరంగ క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి అఖీల ప్రియ నంద్యాల ఎమ్మెల్యే శిల్పాకు సవాల్....

2లో



**నంద్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీలో శిల్పా కుటుంబం చేరేందుకు పైస్థాయిలో పైరవీలు, మంతనాలు సాగిస్తున్నారని అలాంటి సమయంలో టిడిపి పార్టీపై ఎందుకు విమర్శలు చేస్తున్నావంటూ ప్రశ్నిస్తు మాపై చేసిన ఆరోపణలను సాక్షాధారాలతో రావాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోం "రెడ్డికి మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ సవాల్ విసిరారు. భూమా నాగిరెడ్డిపై, తెలుగుదేశం పార్టీ నాయకులపై మాట్లాడిన మాటలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, కౌన్సిల్ సమావేశంలో ఎస్సీ, మైనార్టీ అయిన టిడిపి కౌన్సిలర్లను గొర్రెలు అని సంబోధించిన ఎమ్మెల్యే సతీమణి, కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని అఖీల ప్రియ డిమాండ్ చేశారు. గురువారం విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి భూమా కుటుంబం దౌర్జన్యాలకు, అరాచకాలకు, కబ్జాలకు పాల్పడుతున్నారని నేను తలుచుకుంటే అన్ని బయటపెడతానని మాట్లాడిన ఎమ్మెల్యే ఎందుకు బయటపెట్టడం లేదంటూ ప్రశ్నించారు. రెండురోజుల క్రితం మీడియా సమావేశంలో ఫిబ్రవరి 4వ తేది సాయంత్రం 4 గంటలకు గాంధీచౌక్ వద్ద మాపై ఆరోపణలు చేసిన వారు ఆధారాలతో సహా రావాలని డిమాండ్ చేశారు. మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి

---

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కుట్ర -ఎమ్మెల్యే

- యం.పి.డి.ఓ. వెంకటరమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- ఓ నాయకుడి ఆదేశంతో ముఖం చాటేసిన వాలెంటీర్లు
- ముందస్తు సమాచారం ఇవ్వని యం.పి.డి.ఓ.పై ఎమ్మెల్యే ఆగ్రహం

**నందికొట్కూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ అడ్డుకునేందుకు కొంత మంది కుట్ర చేశారని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో 1వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులకు ముందుగానే సమాచారం ఇచ్చి వెళ్ళానని అయితే కార్యక్రమంలో భాగస్వామ్యులైన వాలెంటీర్లు 33 మంది ఓ వ్యక్తి వలన విధులకు రాకుండా ముఖం చాటేశారని ఈ విషయం మండల అభివృద్ధి అధికారి వెంకటరమణ తనకు తెలుపలేదని ఆయనపై జిల్లా కలెక్టర్‌కు, జడ్పీ సి.ఇ.ఓ.కు ఫిర్యాదు చేశానని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 62 సచివాలయాలలో దాదాపు 70 వేల ఇళ్ళకు గడప గడపకు మన ప్రభుత్వం కార క్రమం నిర్వహించానని ఎక్కడ కూడ ఇలాంటి సంఘటన రాలేదని, ప్రజలు స్వచ్ఛంధంగా తరలి వచ్చి తమ సమస్యలు తెలిపి జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారని, దీనిని జీర్ణించుకోలేని వారు వాలెంటీర్లను రాకుండ చేశారని ఇదంత మండల అభివృద్ధి అధికారి నిర్లక్ష్యమే కారణమన్నారు. ఒక ఎమ్మెల్యేగా దీనిని తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తే గ్రామాభివృద్ధి కొరకు రూ.20లక్షల నిధులు వస్తాయని దీంతో గ్రామంలో చిన్నచిన్న సమస్యలు పరిష్కారం అవుతాయని ఇది చక్కటి అవకాశమని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించాల్సిన భాధ్యత యం.పి.డి.ఓ దేనని షెడ్యూల్ ప్రకారం నేను వెళ్ళానని 15 నిమిషాలు అనంతరం వాలెంటీర్లు రాలేదని ఆయన చెప్పడం ఏంటని ముందుగా చూచు కోవాల్సిన భాధ్యత అతనిదేనని 33 మంది వాలెంటీర్లు రాక పోతే కార్యక్రమం సాధ్యం కాదని తిరిగి వచ్చానని ఇది ప్రజలకు సంభంధించిన విషయమని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని కాని కొంత మంది కారణంగా ఇలా జరగడం దురదృష్టకరమని దీనిపై జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



---

## సమిష్ట కృషితో రోడ్డు ప్రమాదాలు నియంత్రించండి : జిల్లా ఎస్పీ

### : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు....

**కర్నూలు క్రైమ్, జనవరి, 02, ప్రభాతవార్త ః**

రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేసేలా చర్యలు చేపట్టాలని జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. వివరాలు గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై పోలీసులు తీసుకున్న చర్యలు వివరాలను ఆదివారం విడుదల చేశారు. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారిపై 1016 కేసులు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 7721 కేసులు మైనర్ల పై 33 కేసులు. ఒన్‌వే లో రాంగ్ రూట్ వెళ్ళిన వారిపై 157 కేసులు. మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారిపై 253 కేసులు. ఏలాంటి రికార్డులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారి పై 12120 కేసులు. సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కారు జీవులు తదితర వాహన చోదకుల పై 552 కేసులు. అతివేగంతో వెళ్లి న వాహనాల పై 2618 కేసులు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లిన వాహానాల పై 385 కేసులు. త్రిబుల్ రైడింగ్ పై 1351 మంది కేసులు. రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్రవాహానాల పై 1290 కేసులు. రాంగ్ పార్కింగ్ చేసిన త్రీవీలర్ మరియు ఫోర్ వీలర్ వాహనాల పై 701 కేసులు. నంబర్ ప్లేట్ లేని 556 వాహనాలను సీజ్ డ్రంకన్ డ్రైవ్ 52 కేసులు. మొత్తం 5 లక్షల 38 వేల..



2లో

---



## నిప్పుకు చెదలు పట్టవు..!

- బైరెడ్డిసిద్ధార్థతో పెట్టుకుంటే మృత్యువును కౌగిలించుకున్నట్లే..
- ఇదంతా చీకటి తోడేళ్ల కుట్ర

నిప్పుకు చెదలు పట్టవు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి రాజకీయం అలాంటిదే, తనతో పెట్టుకుంటే మృత్యువును కౌగిలించు కున్నట్లేనని సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డిలు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

**మిడుతూరు, ఫిబ్రవరి02, ప్రభాతవార్త ;**

మిడుతూరులో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి రాజకీయంగా ఎదుగుదల చూసి ఓర్వలేక శత్రువులు ఎక్కువయ్యారని, ఆ శత్రువులు అనుకూల శత్రువుల అన్నది త్వరలో తేలనుందన్నారు. రాజకీయాలకు భయపడే వారే తమ భవిష్యత్‌పై ఆందోళన చెందేవారే ఇలాంటి చీకటి ఎత్తులు, చీకటి కుట్రలు పన్నుతారని, అలా చేతకాని వారే కటౌట్లను కాల్చడానికి సిద్ధపడతారని, ఇలాంటి వారిని చీకటి తోడేళ్లు అని అంటారన్ననరు. ఇలాంటి తోడేళ్ల పట్ల సిద్ధార్థ ప్రయివేట్ సైన్యం ఒక కన్నేసి ఉంచిందని నిజాలు బయటపడిన నాడు వారికి చీకటి గతే పడుతుందని వదిలే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా ఎలాంటి మచ్చ లేకుండా అభివృద్ధి ధ్యేయంగా ప్రజల పక్షాన నిలబడి నాయకులకు కార్యకర్తలకు అండగా నిలుస్తున్న సిద్ధార్థరెడ్డిని అవమానపరిచే చర్యలకు పాల్పడితే వారికి అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ సంఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి నిజాలు నిగ్గు తేల్చి భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, సర్పంచ్ స్వామిరెడ్డి, చిన్న పుల్లారెడ్డి, ఎల్లారెడ్డి, దాసి కృష్ణారెడ్డి, కరీం, కృష్ణారెడ్డి, భూపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలలో ఫుడ్ సేఫ్టీ విభాగం

**తరువాయి..** ప్రధానంగా కర్నూల్ మున్సిపల్ కార్యాలయ పరిధిలో వెంకట రాముడు అనే ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మాత్రమే ఉన్నారు. ఆయనకు సహాయకుడు కూడా ప్రత్యేకించి ఎవరూ లేరు. ఒక జూనియర్ అసిస్టెంట్‌ను కుదిరితే వెంట తీసుకెళ్లొచ్చు.. అదీ లేదంటే ప్రశాంతంగా టైంపాస్ చేయవచ్చు. కర్నూలు నగరంలో వేల సంఖ్యలో ఉన్న హోటల్స్, బేకరీలు, ఫుడ్ ఐటం మేకింగ్ సెంటర్లు,కిరాణా సరుకుల అంగళ్లు తదితర కేంద్రాలపై వరుసగా ఒక అధికారి దాడులు చేసి నివేదికలు ఇవ్వాలంటే సంవత్సర కాలం పడుతుంది. కానీ వారి టార్గెట్ల మేరకు కేసులు కాగితాల్లో నమోదు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోవడం లేదన్న కోణంలో గతంలో మునిసిపల్ కార్యాలయ ఆరోగ్య విభాగం అధికారులు హోటల్స్‌పై రైడ్ చేసి కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇక నంద్యాల విషయానికొస్తే అక్కడ ఒకే ఒక్కడు సేఫ్టీ అధికారి. రెండు నెలల క్రితం టూరిస్ట్ హోటల్ పై వివాదాలు రేగాయి. ఆపసోపాలు పడుతూ అక్కడ శాంపిల్స్ స్వీకరించారు. వాటిని ల్యాబ్‌కు పంపారు. ఒక శాంపిల్‌లో కల్తీ జరిగినట్లు ల్యాబ్ రిపోర్ట్ వచ్చింది. ఆ విషయంపై కేసు నమోదు చేసేందుకు వారికి తీరిక లేదట. ఇతర పనుల ఒత్తిడి ఎక్కువగా ఉందట. అంతేకాదు ఆ ఒత్తిడి తట్టుకోలేక సదరు అధికారి మెడికల్ లీవ్ లో వెళ్లిపోయాడు.

ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ ప్రాంతాలకు అన్నిటికి కలిపి అక్కడ ఒక అధికారి ఉన్నాడు, ఇక్కడ ఫుడ్ సేఫ్టీ విభాగం తనిఖీలు చేయడం మాటేమో గాని వారి టార్గెట్ల వరకు కేసులు నమోదు చేస్తున్నట్లు చర్చ జరుగుతుంది, ఇలాంటి బలహీన పరిస్థితుల్లో ఫుడ్ సేఫ్టీ విభాగం ఎంతవరకు తమ విధులు నిర్వహించగలరు అన్న విషయం ఆలోచించాల్సిన అవసరం ఉంది. సదరు విభాగం నామకవాస్తుదవడంతో వ్యాపారులు సైతం తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. అయితే ఏనుగు చచ్చిన పదివేలే బతికినా పదివేలే అన్న సామెత చందంగా... ఈ విభాగం సిబ్బంది, సౌకర్యాలు ఉన్న లేకపోయినా... వ్యాపారులకు అవసరమైన మేరకు అందుబాటులో ఉంటుందన్న విమర్శ కూడా ఉంది. ఇంకా ఈ మధ్యకాలంలో ఏర్పాటుచేసిన చాలా హోటల్స్ వైపు ఫుడ్ సేఫ్టీ అధికారులు కన్నెత్తి కూడా చూసినట్లు లేరు. వారే వచ్చి కలవడం తగిన అనుమతులు తీసుకెళ్లడం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఫుడ్ సేఫ్టీ విభాగానికి అధికారులు, సిబ్బంది కొరత బాగా ఉంది. సౌకర్యాలు కల్పిస్తే మెరుగైన ఫలితాలతో పాటు చలానా రూపంలో ప్రభుత్వ ఆదాయం పెరిగే అవకాశం కూడా లేకపోలేదు.

## టిడిపి పార్టీలో చేరేందుకు.. శిల్పా కుటుంబం మంతనాలు..!

**తరువాయి..** రావాలని, మేం టిడిపి పార్టీకి రాజీనామా చేసి వస్తామని పేర్కొన్నారు. గాంధీచౌక్ వద్ద పోలీసులు అడ్డంకులు సృష్టిస్తే మీ ఇంటివద్దనే మీడియా సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ ఓట్లకు కాళ్లపట్టుకుంటారు. గెలిచిన తరువాత పక్కన కూర్చోని సమస్యలపై మాట్లాడితే మీరు ఓర్చుకోలేరంటూ ఆరోపించారు. రాజకీయాలు హుందాగా చేయాలని, కమర్షియల్ రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు. శిల్పా కుటుంబం తెలుగుదేశం పార్టీ పెద్దలతో టచ్‌లో ఉండి అదే పార్టీపై బురదజల్లడం మానుకోవాలన్నారు. వైసీపీ పార్టీలో ఏమి జరిగిందో అర్థం కావడం లేదని పార్టీ టిక్కెట్ వస్తుందో రాదోనని టిడిపి పార్టీలోకి రావాలని ముమ్మరంగా ప్రయత్నాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి దాడులు జరిగి నాలుగు రోజులైనా ఎలాంటి చర్యలు లేవు. 26 షాపింగ్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మించారని ఎసిబి అధికారులు బహిరంగంగా చెప్పినా చర్యలు లేవు. ప్రస్తుత మున్సిపల్ కమిషనరు అనుమతులు లేని భవనాల నిర్మాణాల్లో ఎందుకు నివాసం ఉంటున్నారో, ఎందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోలేదో అని ప్రశ్నించారు. గతంలో మా నాన్న భూమా నాగిరెడ్డితో మీ తండ్రి శిల్పా మోహన్‌రెడ్డి పోటీపడి ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాట తప్పిన విషయం గుర్తిచేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు మీ భజనకే సరిపోయిందని టిడిపి కౌన్సిలర్లు తాగునీటి సమస్యను కౌన్సిల్ దృష్టికి తేస్తే ఆవేశం, ఆక్రోషంతో నాగిని రవిసింగారెడ్డి గొర్రెలని మాట్లాడినందుకు వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ జైనాబి మాట్లాడుతూ మమ్ములను గొర్రెలు అని మాట్లాడిన నాగినిరెడ్డిని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు ఒంటివెలగల శీలం భాస్కర్‌రెడ్డి, మాజీ విఆర్వో మోహన్‌రెడ్డి, శివశంకర్ యాదవ్, కృపాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్ట కృషితో రోడ్డు ప్రమాదాలు నియంత్రించండి : జిల్లా ఎస్పీ

**తరువాయి..** ఈ-చలనాల పెడింగ్‌లో ఉన్నాయని ఈ నెలలో 34589 ఈ చలనాలను రూ.72 లక్షల 87 వేల965రూపాయలను రికవరీ చేశామన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినా రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100కు సమాచారం చేరవేయాలని జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.పోలీసు అధికారులకు పలు అదేశాలను జారీ చేశారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ స్పీడ్ బ్రేకర్లు సూచించేలా వంద మీటర్ల దూరం నుండే హెచ్చరికలు బోర్డులు ఉండాలన్నారు.జాతీయ రహదారుల పై స్పీడ్ గన్స్ తో వేగ నియంత్రణకు కృషి చేయాలన్నారు.డ్రంకన్ అండ్‌డ్రైవ్ మైనర్ డ్రైవింగ్ లపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.వీటితో పాటు హెల్మెట్ సీటు బెల్టు ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా ఫోన్లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా పరిమితికి మంచి ప్రయాణికులు వాహనాల్లో వెళ్ళకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు.వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల నిబంధనలు సూచనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా గమ్యాలకు క్షేమంగా చేరాలని ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ విజ్ఞప్తి చేశారు.

## పేద, మధ్యతరగతి ప్రజల కల సాకారం చేసేలా ఉన్న బడ్జెట్

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** 2023-24 బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజల కల సాకారం చేసేలా, పన్నులు తగ్గించి ఉపశమనం కలిగించే మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు కర్నూలు జిల్లా భారతీయ జనతాపార్టీ కృతజ్ఞతలు తెలిపింది. బిజెపి కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశంను 3వ తేదిన ద్వారక ఫంక్షన్‌హాల్, రైల్వేస్టేషన్ రోడ్డు అధోని నగరం నందు ఏర్పాటు చేయడమైంది. జిల్లా అధ్యక్షులు రామస్వామి అధ్యక్షతన జరుగు సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి సునీల్ డియోదర్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళీ, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనిగిరి నీలకంఠ అన్నబాష రాష్ట్ర కన్వీనర్ ప్రకాష్ జైన్ పాల్గొని మార్గదర్శనము చేస్తారు. సమావేశంలో సంస్థాగత విషయాలు, ప్రవాస్ యోజన సమీక్ష, రాబోవు సంస్థాగత కార్యక్రమాల గురించి చర్చించడం జరుగుతందన్నారు. సమావేశానికి జిల్లా పదాధికారులు, జిల్లాకార్యవర్గ సభ్యులు, జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర పదాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా, మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల రాష్ట్ర పదాధికారులు, వివిధ సేల్స్ రాష్ట్ర, జిల్లా కన్వీనర్లు ప్రతే ్యక అహ్వానితులు వీరు తప్పక పాల్గొనాల్సిందిగా భారతీయ జనతాపార్టీ కోరుకుంటుంది.

## పెనుగొండ బాబయ్య ఉరుసు మహోత్సవం ప్రారంభం

**వెల్దుర్తి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని 15వ వార్డులో వీరన్నగట్టు కొండ క్రింది ప్రాంతంలో వెలసిన పెనుగొండ బాబయ్య(బాబా ఫక్రుద్దీన్) ఉరుసు మహోత్సవం అశేషభక్త జనుల నడుమ నిర్వాహకులు ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం గంధంతో ప్రారంభమైంది.ఈ ఉరుసుకు భక్తులు హాజరై ఫాతేహా చేసి పెనుగొండ బాబయ్య ఆశీస్సులు పొందారు.ఈ దర్గా ఎంతో మహిమ గలదిగా పేరుంది.దర్గాను నిర్వాహకులు పూలు,విద్యుత్‌దీపాలతో దర్గాహ్‌ను అందంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో భాగంగానే తెల్లవారుజామున కొలంబావి వద్ద గల దర్గాహ్ నుంచి గంధంను మేళతాళాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తూ కొండ క్రింది ప్రాంతం వద్ద గల పెద్ద దర్గాహ్‌కు తీసుకెళ్లారు.ఉరుసులో ఫాతేహాల అనంతరం భక్తులందరికి మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.శుక్రవారం సాయంత్రం కిస్తీ బండితో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేస్తూ దర్గాకు చేరుకుంటారన్నారు.ఇక్కడకు కులమతాలకు అతీతంగా వచ్చిన భక్తులు కోరుకున్న కోర్కెలు తీరి మరల దర్గాకు వచ్చిన సంఘటనలు చాలా ఉన్నాయి.అదేవిధంగా నిర్వాహకులు భక్తులందరికి మిఠాయితో పాటు అన్నదానంను ఏర్పాటుచేశారు. మైనారిటీ నాయకులు జి.యస్.ఆరిఫ్,డాక్టర్.అమీర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడపిల్లల చదువు - సమాజానికి మార్గదర్శకం

**-కెజిబివి ఉర్దూ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఇష్టంతో చదవడంతో ఎలాంటి సబ్జెక్టులోనైనా ప్రావీణ్యత సంపాదించుకో వచ్చని అడపిల్లలు చదువులో రాణిస్తే సమాజం అభివృద్ధితో పాటు మార్గదర్శకంగా నిలుస్తారని రా ష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ ఎస్ఎండి నౌమాన్ పేర్కొన్నారు. గురువారం ఉర్దూ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ అజీజ్ అధ్వర్యంలో వైయస్ఆర్ నగర్‌లో ఉన్న మైనార్టీ విద్యార్థులకు పదవతరగతి ల్యాంగేజ్ ఉర్దూ మెటీరియల్ ఉచితంగా పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఉర్దూ జిసిడిఓ నాగసువర్చల పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో అడపిల్లల పాత్ర చాల గొప్పదని వారు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులతో పాసై తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల గౌరవం పెంపుదలకు కృషిచేయాలని కోరారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మెటీరియల్‌ను డివిజన్ అసోసియేషన్ నాయకులు ఉశేన్ బాష, ఆర్థికసౌజన్యంతో ఇచ్చారు. మెటీరియల్ తయారి కోసం ప్రతిఒక్కరు కష్టపడ్డారని తెలిపారు. షమీమ్ భాను, అంజద్ షరీఫ్, ఖురేషి, ఎండి రఫీ, పఠాన్ ఇమ్రాన్, ప్రిన్సిపాల్ హబ్సిబాలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హాలిగేర బిటి రోడ్డును తక్షణమే వేయాలి

**ఆస్పరి,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హాలిగేర గ్రామానికి వెళ్లే బిటిరోడ్డు పూర్తిగా గుంతల మయమై వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉందని వెంటనే బిటి రోడ్డు వేయాలని సిపిఎం జిల్లా నాయకులు హనుమంతు,మండల నాయకులు బాలకృష్ణలు డిమాండ్ చేశారు. సిపిఎం ఆద్వర్యంలో గురువారం స్థానిక రోడ్డులో హాలిగేర గ్రామస్తులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని-పత్తికొండ రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే 3కి.మీలు బిటిరోడ్డు పూర్తిగా గుంతలు పడిందన్నారు. ఆ గ్రామస్తులు ఎక్కడికైనా వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారన్నారు. గడప గడపకు వచ్చిన మంత్రి దృష్టికి కూడా రోడ్డు సమస్యను గ్రామస్తులు తీసుకెళ్లారని అయితే ఇప్పటివరకు ప్రభుత్వం కానీ,అధికారులు కానీ పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేము అభివృద్ధి చేస్తున్నామని నాయకులు సభలలో చెబుతున్నారు తప్ప గ్రామాల్లో ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు స్పందించి ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులను బాగు చేయాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆద్వర్యంలో ప్రజలను కలుపుకుని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామాంజనేయులు,రాముడు,గణేష్ తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవాలు

**హొళగుంద,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** హొళగుంద గ్రామ ఇలవేల్పు అయిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు జనవరి 26వ తేదీ నుండి ప్రారంభమై గురువారం అంగరంగ వైభవంగా ముగిసినట్లు ఆలయ వంశపారంపర్య ఆలయ ధర్మకర్త హెచ్ రాజా పంపన్నగౌడ్,తనయుడు సిద్దార్థగౌడ్,సోదరుడు శివన్నగౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో కొలువైన శ్రీ సిద్దేశ్వర స్వామి,సిద్దమ్మలకు భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మహా రథోత్సవం,లంకా దహనం కార్యక్రమాలు ఎంతో వైభవంగా ముగిశాయి. వారంరోజుల పాటు స్వామి వారి ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్ర,కర్నాటక భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. రథోత్సవం సందర్భంగా సాంస్కృతిక కన్నడ నాటక కలియుగదల్లి గర్జిసిద కన్నడ అర్జునురు నాటక పాత్రలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కర్నాటక శిరుగుప్ప ఎమ్మెల్యే సోమలింగప్ప కన్నడ నాటకం తిలకించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి ఇంట్లో ఆడపిల్లలు,బంధువులు,మిత్రులతో ప్రతి ఇంట్లో సందడి నెలకొంది. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ ఈశ్వరయ్య,ఎస్ఐ అబ్దుల్ జహీర్‌ల ఆద్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## సాయి యువసేన సేవలు మార్గదర్శకాలు

**నంద్యాల హోస్పటల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** సమాజంలో సాయి యువసేన సర్వీసు సేవలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉంటున్నాయని పలువురు కితాబిచ్చారు. గాజులపల్లె హనుమాన్ నగర్‌లో కొన్ని నిరుపేద కుటుంబాలకు సాయి యువసేన సర్వీస్ సేవా సంస్థ ద్వారా చీరలు, నాలుగు రకాల పండ్లు పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమలో ప్రెసిడెంట్ రవితేజ, సెక్రెటరీ నాగేంద్ర, జాయింట్ సెక్రెటరీ బాలవుశేని, అడ్వయిజర్ హరిష్, బాలశివుడు, వేణు, అంజనేయులు, వెంకటరంగయ్యలు పాల్గొని నిరుపేదలైన కుటుంబాలకు కొంచంలో కొంచం చేదోడుగా మేమున్నామంటూ భరోసా నిస్తు పలురకాల వస్తువులను పంపిణి చేయడం జరిగింది. సాయి యువసేన రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారికి సహాయం చేయడం, బ్లడ్ డోనేషన్ చేయడం, నిరుపేద కుటుంబాలకు సరుకులు పంచడం, వృద్దులను అనాధాశ్రమాల్లో చేర్పించడం, ఫంక్షన్ హాల్స్‌లో మిగిలిపోయిన భోజనాన్ని పంచడం తదితర సేవలను ఈసంస్థ గత కొంతకాలం నుంచి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

## మంత్రి దృష్టికి మంత్రాలయం సమస్యలు తెలియజేసిన సర్పంచ్

**మంత్రాలయం,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి బూడి ముత్యాలనాయుడు దృష్టికి గురుంవారం తెలియజేశారు.ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గంలోని సర్పంచ్‌ల ప్రతినిధిగా రాష్ట్రస్థాయి సర్పంచ్‌ల సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంత్రాలయంలో నెలకొన్న ప్రధాన సమస్యలైన సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా రాత్రనక,పగలనక కష్టపడుతున్న పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు,పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలిపారు.ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి కూడా వినతిపత్రం సమర్పించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.అనంతరం మంత్రికి దుశ్శాలువా కప్పి,శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.

## పెళ్లి వేడుకల్లో నేతల సందడి

**తుగ్గలి,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జక్ల తండాలో మాజీ జడ్‌పిటిసి నారాయణ నాయక్,ఆ గ్రామ సర్పంచ్ లక్ష్మిల కుమారుని వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వివాహ వేడుకలకు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,జడ్‌పిటిసి చైర్మన్ పాపిరెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల వైసిపి నేతలు,ప్రజాప్రతినిధులు,ఇతర పార్టీ నేతలు పెళ్లి వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నిరసిస్తూ సి.పి.యం.పార్టీ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ ధిష్టి బొమ్మను ధగ్ధం చేశారు. శుక్రవారం సి.పి.యం.పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి పటేల్‌కూడలీలో ధర్న రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతు మోడీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు ఏళ్ళు అవుతున్న ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన బడ్జెట్‌లో ఏపికి మొండి చేయి చూపారని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి రూ.30 వేల కోట్లు, ఆహార సబ్సిడికి రూ.90 వేల కోట్లు, ఎరువులకు రూ.50 వేల కోట్లు కోత విధించడం జరిగిందని, 42శాతం ఉన్న నిరుద్యోగులను మరిచారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని అధికార పక్షం, ప్రతిపక్షం స్పందించక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మరియు ప్రజా సంఘాల నాయకులు బెస్తరాజు, బీబీ, నారాయణ, వేణుగోపాల్, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం..

**- పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు**

**మద్దికెర,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** తెదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పత్తికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రమైన మద్దికెరలో నబీరసూల్ గృహం నందు ఉన్న శుభకార్యానికి కెఈ శ్యాంబాబు విచ్చేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గుడూరు ధనుంజయుడు,రాజన్న యాదవ్,రంగయ్య,లక్ష్మీనారాయణ,టైలర్ హరి, న్యాసరి చంద్ర,గడ్డం రామాంజనేయులు,వితోపా,చాంద్‌భాషా,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరైతు ఈకెవైసి చేయించుకోవాలి

**దేవనకొండ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** రబీసీజన్‌లో సాగుచేసిన పంటలకు పంటనమోదు చేయించుకున్న ప్రతిరైతు ఈకెవైసి చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్‌మోహన్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతుభరోసా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. మండలంలో పంటనమోదు చేయించుకున్న ప్రతి రైతు ఈకెవైసి 4,5రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. రైతుభరోసా కేంద్రం నందు అవసరమైన రైతులకు ఎరువులను ఇవ్వాలన్నారు. ఆర్‌బికె సిబ్బంది ప్రతిరోజు డిజిటల్ కిశోక్‌ను ఓపెన్‌లో ఉంచాలన్నారు. సిఎం యాప్‌లో వేరుశనగ,పప్పుశనగ ధరలను ప్రతిరోజు అప్‌డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు,ఏఈఓలు యోగేంద్ర, జయరాం,రంగన్న,వీఏఏలు మల్లికార్జున,రంగన్న,రైతులు పాల్గొన్నారు.

## కార్మికులకు,రైతులకు మొండి చేయి చూపించిన కేంద్ర బడ్జెట్

**బనగానపల్లె,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పేద,బడుగు,బలహీన వర్గాలకు,రైతులకు,కార్మికులకు ఏమాత్రం ఉపయోగంలేదని సామాన్యుల పై భారంమోపే విధంగా ఉందని,బడా పారిశ్రామికవేత్తలకు బడ్జెట్ దోచి పెట్టే విధంగా ఉంది తప్పా సామాన్యులకు ఒరిగిందేమిలేదని ఏఐటీయుసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివబాలకృష్ణ అన్నారు.గురువారం బనగానపల్లె నియోజకవర్గ ఏఐటీయుసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన విభజన హామీల్లో ఏఒక్క దానికి కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఈ బడ్జెట్ అంశాలను ప్రజల వద్దకు తీసుకువెళ్తామని కేంద్ర ప్రభుత్వం మోసపూరిత విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.కార్మికులకు,రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

## ఈకెవైసి తప్పనిసరి : ఏఓ ఆనంద్

**చిప్పగిరి,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** రబీసీజన్‌లో పంట వేసుకున్న ప్రతిరైతు కూడా ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు మండల వ్యవసాయాధికారి ఆనంద్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరిలో వ్యవసాయ కార్యాలయంలో రైతుభరోసా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు కేవలం 20శాతం మంది రైతులు మాత్రమే ఈకెవైసి చేసుకున్నారని,ఈ నెల 15నాటికి ప్రతిఒక్క రైతు కూడా తప్పనిసరిగా ఈకెవైసి పూర్తి చేయాలని తెలిపారు. ఈకెవైసి చేసుకుంటే ప్రభుత్వం అందించే సబ్సీడీ,ఇన్‌పుట్,కరువు పరిహారం అందుతాయన్నారు. ఈ అవకాశంను ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమాదేవి,ఆర్‌బికె సిబ్బంది రంగస్వామి,ప్రతాప్, సుబ్బరాయుడు,రాకేష్,వంశీ,సునీత,మనోహర్,భాష తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ప్రజావ్యతిరేక బడ్జెట్




**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేక బడ్జెట్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వై నరసింహులు, డివిజన్ కార్యదర్శి ఎం శంకర్‌లు విమర్శించారు. ఏపిటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ధరల పెరుగుదల నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని దీంతో భవిష్యత్తులో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వారు ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకానికి నిధులు తగ్గించారని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఎలాంటి మార్గాలు సూచించలేదన్నారు. వ్యవసాయ రంగానికి అంతంత మాత్రమే కేటాయింపులు జరిపారని, ఎరువుల ధరలు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. వైద్యరంగానికి, విద్యారంగానికి నిధులు తగ్గించారన్నారు. ఈబడ్జెట్ కేవలం 9 రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలను దృష్టిలో వుంచుకొని రూపకల్పన చేశారని ఇది ప్రజారంజక బడ్జెట్ అని బిజెపి నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని ఇది నిజంగా ప్రజాకంటక బడ్జెట్ అన్నారు. విద్యార్థి,యువజన, కార్మికుల రైతు కూలీల సంక్షేమం గురించి బడ్జెట్ ఎక్కడా ప్రస్తావించలేదని పేర్కొన్నారు. ఈసమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రఫీ, కోశాధికారి చౌడప్ప, నాయకులు మహమ్మద్ మౌలిసా, అజీస్, రవి, హరి తదితరులు పాల్గొన్నారు.

## బిలకల గూడూరు పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

**గడివేముల, ఫిబ్రవరి02, ప్రభాతవార్త ;** మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో ఎంపీఎస్ఎస్ స్పెషల్, ఎంపీపీఎస్ ఉర్దూ స్కూల్, ఎంపీయూపీఎస్ పాఠశాలలను గురువారం మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను, అటెండెన్స్ రికార్డులను పరిశీలించారు. అలాగే నాడు-నేడు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్ననరు.

## స్పందనకు అధికారుల స్పందన ఏది..?

**వెల్దుర్తి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అహర్నిశలు శ్రమిస్తూ,వారి జీవితాలలో వెలుగులు నింపడమే లక్ష్యంగా పెట్టుకుంటే సచివాలయం ఉద్యోగుల వల్ల ఆ లక్ష్యం కాస్తా నీరుగారి పోతుంది.మండల కేంద్రమైన వెల్దుర్తి సచివాలయం-2లో గురువారం మధ్యాహ్నం 4-30 గంటల సమయంలో కేవలం ఐదుగురు అధికారులే ఉన్నారు.ఇక మిగిలిన వారు ఎక్కడున్నారో ఏమో ఉన్నతాధికారులకే తెలియాలి.గ్రామపంచాయతీ కార్యదర్శి,డిజిటల్,వెల్ఫేర్‌అసిస్టెంట్,మహిళాపోలీస్,ఇంజనీర్‌అసిస్టెంట్‌లు మాత్రమే ఉన్నారు.ఇక మిగిలిన వారు లేరు.సర్వేయర్ రీసర్వేలో ఉన్నట్లు తెలిసింది.ఏఎన్ఎం సెలవులో ఉందని సమాచారం.ఇక మిగిలిన వారి పరిస్థితి ఏమిటో పర్యవేక్షణ అధికారులే చెప్పాల్సి వస్తుంది.జిల్లాకలెక్టర్ పదే పదే చెబుతున్నారు. గ్రామసచివాలయాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలంటున్నారు. అయితే ఆచరణ జరుగడం లేదు.మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి ఏలా ఉందో గ్రహించవచ్చు.మండల అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది.ఫేస్‌లో యాప్,థంబ్ వచ్చిన ఉద్యోగస్తులో మార్పు రాకపోవడం విచారకరం.ఇప్పటికైనా ప్రభుత్వ లక్ష్యం నీరుగారకుండా మండల,జిల్లా అధికారులు చూస్తారని ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని ఆశిద్దాం.

## బడ్జెట్ ఉపయోగకరంగా లేదు

**; ఆదోని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి02, ప్రభాతవార్త ;** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని ఆదోని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దేవిశెట్టిప్రకాష్, కర్నూలు జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఎంఎండీ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం వారు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడు తూ బడ్జెట్‌లో రైతులకు గానీ, చిన్నచిన్న వ్యాపారస్థులకు గానీ ఎటువంటి ఉప యోగం లేకుండా పోయిందన్నారు. స్పెషల్‌గా మన రాష్ట్రానికి ఎలాంటి బడ్జెట్ లేదని, పోలవరం ప్రాజెక్టు గానీ, రాయలసీమ ప్రాంతానికి గానీ ఎలాంటి ఆర్థిక సాయం లేదన్నారు. రాష్ట్రానికి స్పెషల్ ప్యాకేజీ గురించి ఎలాంటి మాట లేదన్నారు. మన రాష్ట్రం గురించి ఫండ్స్ అడిగే ఒక నాయకుడు లేదని, అలాగే వైసీపీ అయినా గానీ టీడీపీ ఎంపీలు అయినా ఒక్కరు కూడా రాష్ట్ర అభివృద్ధిపై మాట్లాడకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికి బడ్జెట్‌లో, అలాగే మనదేశంలో ఉన్న 130 కోట్ల జనాభాలో 90 కోట్ల మంది వ్యవసాయ రంగంలో ఉన్నారని, ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ గురించి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడుతుందని, ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేదని ఆరోపించారు. యువజన కాంగ్రెస్ నాయకుడు తాయన్న, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు హుసేన్ బాషా, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనని గ్రామానికి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి



**కర్నూలు రూరల్,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** సచివాలయ,వాలంటరీ వ్యవస్థ ద్వారా పరిపాలనని గ్రామానికి తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జెరదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్,మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ,కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసులకు ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్,గ్రామస్తులు,మండల స్థాయి అధికారులు,వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సుధాకర్ గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా చేసిన ఆర్థిక సహాయాన్ని బుక్‌లెట్ ద్వారా ఎమ్మెల్యే స్వయంగా వివరిస్తూ ముందుకు సాగారు. గడప గడప కార్యక్రమంతో ఉల్చాల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే కు గ్రామంలోని మహిళలు బొట్టుపెట్టి హారతినిచ్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నుండి ఏవైన సంక్షేమ పథకాలు లేదా సాయం పొందాలంటే పట్టణాల్లో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే వారని కానీ జగనన్న ప్రభుత్వంలో సచివాలయ,వాలంటరీ వ్యవస్థ ద్వారా పరిపాలనను గ్రామానికి తీసుకొచ్చారన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి దగ్గరకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు,వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రజలు కూడా జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు సత్యారెడ్డి,శ్రీధర్,మాజీ ఉపాధ్యక్షుడు వాసు,సుధాకర్,షేక్ కలాం,పశువుల సుధాకర్,గంజిల్లా మాదన్న,ప్రతాప్,పశువుల రాముడు,మండల అధికారులు, ఉల్చాల గ్రామ సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,నాయకులు, కార్యకర్తలు,వైసిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల విస్తీర్ణం పెంచుట, పోషక విలువపై అవగాహన

**గడివేముల, ఫిబ్రవరి02, ప్రభాతవార్త ;** యునైటెడ్ నేషన్స్‌వారు 2023వ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా నామకరణం చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం గడిగరేవుల గ్రామ సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల శాస్త్రవేత్తలు నరసింహ, అరుణ్‌కుమార్‌లు 60 రోజుల నుంచి 90 రోజుల పంటకాలం గల కొర్ర రకాలైన గరుడ, రేనాడు, మహానంది యాజమాన్య పద్ధతులపై మరియు జొన్న రకాలు వాటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు విస్తీర్ణం పెంచడంపైన మరియు చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్య లాభదాయకాలపై రైతులకు వివరించారు. ఏపీ ప్రభుత్వం సెప్టెంబర్ 2023వ సంవత్సరంలో పూర్తిగా ఐవైఎం కార్యక్రమాల చేస్తామని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు నంద్యాల రాజశేఖర్ 2023వ సంవత్సరంలో జనవరి నెల మొదలుకొని డిశంబర్ వరకు వ్యవసాయ మరియు అనుబంధశాఖలు చిరుధాన్యాలపై చేసేటువంటి కార్యక్రమాలపైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, గ్రామరైతులు పాల్గొన్నారు.

## ఓ పి ఎస్ సాధన దీక్షను జయప్రదం చేయండి

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** 2004 సెప్టెంబర్ నుండి అమలులోకి వచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గానికి భరోసా లేని జీవితాన్ని ఇచ్చిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేస్తామని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ హామిని నిలబెట్టుకోకుండా తాత్సారం చేయడం మధ్యమార్గంగా ఏ గ్యారెంటి లేని పెన్షన్ స్కీం అంటూ కొత్త ప్రతిపాదనను తీసుకురావడాన్ని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తు రాష్ట్ర నాయకత్వంలో కడప కలెక్టరేట్ వద్ద 03-02-203 ఉదయం ఓ పి ఎస్ సాధన దీక్షను చేపడుతున్నట్లు ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, డికె జనార్థన్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సిపిఎస్‌ను రద్దుచేస్తామని నేటి గౌరవ ముఖ్యమంత్రి ఆనాటి ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో గల్లి గల్లిన మేం అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేస్తామని హామి ఇచ్చారని అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత ్సరాలైనా సిపిఎస్‌ను రద్దుచేయలేదన్నారు. ఎన్నికల్లో హామి ఇవ్వని పశ్చిమబెంగాల్, పంజాబ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు ఓపిఎస్‌ను అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నాయన్నారు. ఎస్టీయు అధ్వర్యంలో ఓపిఎస్ సాధన దీక్షను చేపట్టామని ఈకార్యక్రమాన్ని జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు అన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

